






# కరువు ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చింది చంద్రబాబే

- పులివెందులకు కృష్ణ జలాలు విడుదల చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్
- కార్యక్రమానికి హాజరైన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పులివెందుల ఇన్చార్జి బీటెక్ రవి

కదిరి సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త).

కరువు ప్రాంతమైన రాయలసీమకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చి సస్యశ్యామలం చెయ్యాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి రూరల్ మండలంలోని పట్నం గ్రామ సమీపాన కదిరి నియోజకవర్గం లోని తలుపుల మండలం,


గంగపూజ చేస్తున్న ఎంఎల్ఏ కందికుంట వెంకట ప్రసాద్, కడప ఎంఎల్ఏ మాధవిరెడ్డి తదితరులు

కడప జిల్లాలోని పులివెం దుల నియోజ కవర్గానికి హెచ్ ఎన్ ఎస్ ఎస్ ప్రధాన బ్రాంచ్ కెనాల్ ద్వారా నీటి విడుదల కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి హాజరై నీటి విడుదల చేశారు. ఈ సందర్భం గానే గంగమ్మకు పూజలు నిర్వహించి పసుపు కుంకుమ సమర్పించి కొబ్బరి కాయలు కొట్టి నీటిని విడుదల చేయ డం జరిగింది. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు ప్రాజెక్ట్ను పూర్తి చేశారని తెలిపారు. నవ్యాంధ్రప్రదేశ్ లోని టిడిపి ప్రభుత్వ2.0 లో మొదలుపెట్టి పాలనలో పులి వెందుల నియోజ కవర్గానికి నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన మాట మేరకు గత నెల 30న కుప్పం నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణా జలాలకు జల హారతి పట్టడం జరిగిందన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోవడంలేదని, పైగా జగన్మోహన్ రెడ్డి ద్వంద వైఖరి ప్రదర్శించారని విమర్శించారు. చెర్లోపల్లి రిజర్వాయర్ ద్వారా కుప్పంకు నీటిని విడుదల చేశామని, అలాగే పులివెందుల నియోజకవర్గానికి సైతం నీరుస్తామని చెప్పామని, అయితే ఇక్కడ ప్రజలను రెచ్చగొట్టాలని చూశారని విమర్శించారు. ఇచ్చి న మాట మేరకు నేడు పులివెందుల నియోజ కవర్గా నికి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. జీడిపల్లి నుంచి కుప్పం వరకు నీటిని విడుదల చేసిన జరుగుతోందని, గత సంవత్సరంలోనే తలుపుల మండలం లోని కొండారెడ్డి చెరువు సైతం కృష్ణా నది జలాలతో నింపడం జరిగిందని తెలిపారు. రైతాంగం బాగుండాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్న సంకల్ప మని అందులో భాగంగానే పులివెందు ల రైతాంగం అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఆ నియోజకవర్గానికి నీటిని విడుదల చేయడం జరిగినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే కందికుంటకు అభినందనలు.. పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి కదిరి నియోజకవర్గం లోని పట్నం గ్రామం వద్ద హంద్రీనీవా మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా పులివెందల నియోజకవర్గానికి నీటిని విడుదల చేయడం జరిగిందని, మా ప్రాంత రైతాంగం తరపున కదిరి ఎమ్మెల్యే కందికుంట మిగతా 3 లో...









# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 05 సెప్టెంబర్ 2025 పేజీలు : 04













# సీఎం సభ విజయవంతానికి సన్నాహాల్లో నేతలు బిజీబిజీ

- అందరి నేతలు అనంతపురం లోనే...
- జన సేకరణకు నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు
- కళ్యాణ్ దుర్గంలో సురేంద్రబాబు ధర్మవరంలో పరిటాల శ్రీరామ్





అనంతపురం, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త బ్యూరో)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి సందర్భంగా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేశామని ప్రజలకు చాటి చెప్పేందుకు ఈనెల 10వ తేదీన అనంతపురంలో అట్టహాసంగా సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర ముఖ్య నేతలు వస్తుండడంతో అందరి కన్నులు అనంతపురం పైపడ్డాయి. సభలో ఎవరు పాల్గొంటారు? ఏం మాట్లాడతారన్నది చర్చనీయాంశంగా మారింది. రాయలసీమలోనే వెలుగుబడిన ప్రాంతంగా గుర్తింపబడిన ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఈ సభ ద్వారా సీఎం వరాలు గుప్పించే అవకాశం ఉందని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో టిడిపి రాష్ట్ర నాయకులతోపాటు జిల్లా ఎమ్మెల్యేలు దగ్గుబాటి వెంకట ప్రసాద్, ఆమిలినేని సురేంద్రబాబు , కాలవ శ్రీనివాసులు తదితర జిల్లా నేతలు అనంతపురంలో బహిరంగ సభ ఏర్పాటల్లో నిమగ్నమయ్యారు. నియోజకవర్గాల్లో కార్యకర్తలు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి బహిరంగ సభ కు జన సమీకరణకు గురువారం రోజు కళ్యాణ్ దుర్గం లో ఎమ్మెల్యే సురేంద్రబాబు, ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ , తదితర నియోజకవర్గాల్లో సమావేశాలు కూడా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్ తదితర అధికారులు బుధవారం సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ నేపథ్యంలో సీఎం సభ విజయవంతానికి ఏర్పాట్లు ముమ్మరం అయ్యాయని చెప్పొచ్చు. ఈ సందర్భంగా కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ సూపర్ సిక్స్ సభ అనంతపురం లో పెట్టడం తో ఈ ప్రాంతానికి మేలు జరుగుతుందనిచెప్పారు. ముఖ్యమంత్రితోపాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనంతపురం వస్తున్న తరుణంలో పంచాయతీరాజ్ రహదారులతోపాటు చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి అవుతాయని ఆశ భావం వ్యక్తం చేసారు. కాగా అనంతపురంలో గురువారం సభాస్థలి ఏర్పాట్లను పలువురు టిడిపి నేతలు పరిశీలించి.. నిర్వాహకులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ మిగతా 3 లో...

# బై బై గణేశా..

- గంగమ్మ ఒడికి చేరిన వినాయకుడు
- హిందూపురంలో కోలాహలంగా శోభాయాత్ర
- తరలివచ్చిన వేలాదిమంది ప్రజలు


అతి పెద్ద గరిడి గణేష్


బాపూజీ నగర్ గణేష్ శోభాయాత్ర

హిందూపురం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే అత్యంత వైభవంగా గణేష్ శోభా యాత్ర నిర్వహించే హిందూపురంలో ఈసారి కూడా వేడుకలు అత్యంత ఘనంగా గురువారం జరిగాయి. గత ఏడాది చాల ఆలస్యంగా విగ్రహాలు యాత్రలో పాల్గొనగా ఈసారి మాత్రం సాయంత్రం నుంచి పట్టణ వీధుల్లోకి భారీ విగ్రహాలు కూడా తరలివచ్చాయి. అత్యంత ఎత్తైన 29 అడుగుల గరిడి గణేశుని విగ్రహం ఆకర్షణగా నిలిచింది. అంతేకాకుండా బాపూజీ నగర్, శ్రీ వాల్మీకి, ముక్కిడిపేట, అంబేద్కర్ నగర్, గాంధీ సర్కిల్, మొదలగు చోట్ల ఏర్పాటు చేసిన పెద్ద విగ్రహాలు వీక్షించేందుకు జనం తరలివచ్చారు. ఈసారి తొమ్మిది రోజులు పాటు విగ్రహాలను మండపాల్లో పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. అంబేద్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, రైల్వే రోడ్, మెయిన్ బజార్, బైపాస్ రోడ్డు, పట్టు గూళ్ల మార్కెట్ రోడ్డు మొదలగు అన్ని ప్రధాన రహదారులు గణేష్ విగ్రహాలు, భారీ జనంతో కిటకిటలాడాయి. డీజే హోరు, ఎల్ఇడి కాంతి వెలుగులు జిగేల్ అన్నాయి. లేపాక్షి ఆలయం కమిటీ చైర్మన్ కరణం రమానందన్ సౌజన్యంతో పెద్ద ఎత్తున మిగతా 4 లో...

# ధర్మవరంలో రౌడీషీటర్ దారుణ హత్య...!

పట్టపగలు కారుతో టూవీలర్ ను ఢీ కొట్టి కొడవళ్లతో హత్య

- హత్య ఘటన సీసీ పుటేజీ ద్వారా వెలుగులోకి. - పలు హత్య కేసుల్లో ముద్దాయిగా లోకేంద్ర



ధర్మవరం, సెప్టెంబర్,4 (ప్రభాతవార్త)

ధర్మవరం పట్టణంలో పట్టపగలు రౌడీషీటర్ ను దారుణంగా హత్య చేశారు. అందరూ చూస్తుండగానే ప్రధాన రహదారిపైన టూవీలర్లో కూర్చున్న రౌడీషీటర్ ను వెనుక నుంచి కారుతో ఢీకొట్టి కింద పడగానే కొడవళ్లతో దారుణంగా నరికి హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని కొత్తపేటకు చెందిన రౌడీషీటర్ తలారి లోకేంద్ర(26)ను గురువారం సాయంత్రం పట్టణంలోని కొత్తపేటలో శ్రీనిధి మార్ట్ వద్ద ప్రధాన రహదారిపైన స్నేహితుడుతో కలిసి టూవీలర్లో రోడ్డుపై ఆగాడు. వెనుక నుంచి ఒక కారు వేగంగా వచ్చి టూవీలర్ ను ఢీకొంది. కింద పడిపోయిన లోకేంద్రను కారులో నుంచి కిందకు దిగిన ఇద్దరు వ్యక్తులు కొడవళ్లతో లోకేంద్ర మొహం, మెడపైన అతి కిరాతకంగా నరికి దారుణంగా హత్య చేశారు. హత్య చేసిన వెంటనే అదే కారులో వెళ్లిపోయారు. ఈ హత్య చేస్తున్న ఘటన వీడియో సీసీ ఫుటేజీని పోలీసులు సేకరించారు. తలారి లోకేంద్ర గతంలో ఏడాది క్రితం రైల్వేస్టేషన్లో ఆటో బాడుగ విషయంలో అర్ధరాత్రి సమయంలో వీరారెడ్డి అనే వృద్ధుడిని రూ.15 బాడుగ తక్కువగా ఇచ్చాడని కోపంతో రెచ్చిపోయి బండరాళ్లతో కొట్టి హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడు. అనంతరం ఆరు నెలల క్రితం మిగతా 3 లో...

# నేడు జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవం

76 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

హాజరుకానున్న ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్

జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి



అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ఈనెల 5వ తేదీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డ్రామాహాల్‌లో ఉదయం 10గంటలకు జిల్లాస్థాయి ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించినఏర్పాట్లు కోసము కమిటీలను ఏర్పాటుచేశారు. రెండురోజులుగా ఆయాకమిటీసభ్యులుకు అప్పగించిన బాధ్యతలను నిర్వహించారు. ఇంకాతేడాది 60మాత్రమే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేయడం జరిగింది. కానీ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం ప్రసాద్ బాబు ఉపాధ్యాయ సంఘాల కోఆర్డినేషన్ సమావేశంలో నాయకుల విజ్ఞప్తి మేరకు అవార్డుల సంఖ్యను 76కుపెంచడానికి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి రెండు రోజుల క్రితం ప్రభుత్వము రూ. లక్ష రూపాయలను మంజూరు చేసింది. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తో పాటు పలు శాఖల అధికారులు హాజరుకానున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, కావున ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు కోరారు.

# చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వండి

జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్


రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రత్యామ్నాయ పంటలైన చిరుధాన్యాల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సూచించారు. గురువారం బుక్కపట్నం మండలం గూనిపల్లి, కొత్తచెరువు మండలం కేశాపురం, సోమందేపల్లి మండలాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ (పిఎసిఎస్) కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి యూరియా స్టాక్ లభ్యతను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో వరిసాగుకు అధిక నీటి అవసరం ఉండటంతో, తక్కువ నీటితో అధిక లాభాలను ఇచ్చే పంటల సాగుకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. చిరుధాన్యాల సాగు, పండ్ల తోటల ఏర్పాటు ద్వారా రైతులు తక్కువ ఖర్చుతోనే మంచి లాభాలను పొందవచ్చని తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి, సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి పెట్టాలన్నారు. దీంతో మిగతా 4 లో...




02ATP27_02ATP27.qxd 04-09-2025 PM 11:06 Page 1



# వన్యప్రాణులను సంరక్షించడం అందరి బాధ్యత

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హర్షలత




ప్రభుత్వ డిగ్రీకళాశాలలో వన్యప్రాణి దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

కళ్యాణదుర్గం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

వన్యప్రాణులను సంరక్షించుకోవడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చునని స్థానిక శ్రీ విరక్తిగవి మఠం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హర్షలత పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగం నిర్వహించిన జాతీయ వన్యప్రాణి దినోత్సవ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. హర్షలత గలఅధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షించడం మనందరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. శేషయ్య మాట్లాడుతూ ఈ సృష్టిలో అన్ని జీవాలకు ఒకదాని మీద ఒకటి బతుకుతున్నాయని, సృష్టిలో అన్నింటికన్నా పెద్ద వన్నె ప్రాణి మానవుడేనని తెలిపారు. అకడమిక్ కోఆర్డినేటర్ డా. పి. సూర్య నాగిరెడ్డి మాట్లాడుతూ మానవుల సౌకర్యాల కోసం జంతువులను పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారని తెలిపారు. జంతుశాస్త్ర విభాగధిపతి డా. చాముండేశ్వరమ్మ మాట్లాడుతూ వన్యప్రాణులను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే రవిశంకర్, తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ ఎంటి జోష్న, డాక్టర్ శ్యాం ప్రసాద్, ఆంగ్ల అధ్యాపకురాలు డాక్టర్ కవిత, జువాలజీ అధ్యాపకురాలు ప్రభావతి, ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జోకుమారుడు తొమ్మిది రోజులు వేడుకలు

కనేకల్లు సెప్టెంబర్ 04 ప్రభాతవార్త



జోకుమారుడు పూజలు నిర్వహిస్తున్న బారికి కులస్తులు

మండల కేంద్రంలో జో కుమార్ వేడుకలు తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బారికి వన్నూరు స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారిక వన్నూరు స్వామి పద్మ దంపతుల ఇంటిలో బారిక వన్నూరు స్వామి ఉపవాస దీక్షలతో చెరువుకట్ట దగ్గర గల మట్టిని తెచ్చి జోకుమారని విగ్రహం తయారుచేసి ప్రాణ ప్రతిష్టిస్తారు. అనంతరం ఆరు మంది ముత్తైదులో పూజలు నిర్వహించి ముందుగా ఊరి రెడ్డి ఇంటికి వెళ్లి మొదటి పూజ నిర్వహిస్తారు. అనంతరం ఈ తొమ్మిది రోజులపాటు ప్రతి ఇల్లు తిరుగుతూ దర్శనమిత్తు పూజలు అందుకుంటున్నాడు జోకుమారుడు ఎనిమిది రోజులపాటు ప్రతి ఇల్లు తిరుగుతూ పూజలు నిర్వహించి 9వ రోజు పౌర్ణమి నాడు సాంప్రదాయ పద్ధతిలో వేదమంత్రాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి శ్రీ చిక్కనేశ్వర వడియారు చెరువు నందు నిమజ్జనం కావిస్తారు . పున్నమి రోజుతో పూజలు సమాప్తం అవుతాయి. ఈ సంస్కృతి సంప్రదాయ పద్ధతులు బారికి వన్నూరు స్వామి తాత ముత్తాతల నుండి పరంపరగా కొనసాగుతుందన్నారు.

## ఆటోను ఢీ కొన్న బొలెరో ఆటో డ్రైవర్ మృతి

రాయదుర్గం సెప్టెంబర్ 04ప్రభాతవార్త



మృతి చెందిన వన్నూరుస్వామి

అనంతపురం కళ్యాణదుర్గం జాతీయ రహదారిలో గోళ్ళ గ్రామం వద్ద బుధవారం రాత్రి బోలోరో వాహనం ఆటోను ఢీ కొనడంతో ఆటో డ్రైవర్ వన్నూరస్వామి అక్కడి కక్కడే మృతి చెందాడు మరో వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి. వన్నూరుస్వామి రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామానికి చెందినవాడు స్నేహితుని ఆటో రేపేరి కోసం అనంతపురం కు వెళ్లారు ఆటో రేపేరి అనంతరం రాత్రి పది గంటల పైన బయలుదేరారు మార్గమధ్యలో ప్రమాదానికి గురైనట్లు తెలిసింది మృతునికి భార్య జ్యోతి ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు వన్నూరాస్వామి ఆటో నడుపుకుంటూ జీవనం చేస్తుండేవారు ఇంటి పెద్ద దిక్కు మృతి చెందంతో భార్య పిల్లలు ఆనాదు లైయారాని కుటుంబ సభ్యులు గ్రామస్తులు కన్నీరు మున్నెర్యారు.. వన్నూరుస్వామి మృతి తో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి... ప్రభుత్వ ఆదుకోవాలని కోరుతున్నారు

# సమస్యల పరిష్కారానికై ఏపీటీఎఫ్ డిమాండ్




ఏకగ్రీవంగా ఎంపికైన ఏ పి టి ఎఫ్ నూతన కమిటీ సభ్యులు

డి.హిరెహాళ్ సెప్టెంబరు 4 ప్రభాతవార్త




సమావేశంలో మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలపై స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ మండల నూతన కమిటీ నాయకులుడిమాండ్చేశారు. గురువారం డి.హిరెహాళ్మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా ఏపీటీఎఫ్ ఉపాధ్యక్షులు జి.మోహన్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికయ్యేలా సహకరించారు. ఈ నేపథ్యంలో మండల ఏపీటీఎఫ్ నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వము వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను తక్షణంపరిష్కరించాలని వారు డిమాండ్చేశారు. ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ అమలుచేయాలని, ఎంటిఎస్ కాంట్రాక్టు,అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వారు తెలిపారు. వెంటనే పిఆర్సి కమిషన్ ను నియమించాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఆర్థిక, ఆర్థికేతర సమస్యలన్నిటిని కూడా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏకగ్రీవంగా ఎంపికైన డి.హిరెహాళ్ మండలం ఏపిటిఎఫ్ మండల అధ్యక్షులుగా కే.ఎన్ .పద్మశ్రీ, ప్రధాన కార్యదర్శిగా బి.జాఫర్, గౌరవాధ్యక్షులుగా ఆర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా వి.దేవరాజ్ నాయక్, డి.ప్రభాకర్, సి.చన్నవీరస్వామిలను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. కోశాధికారిగా పిరవీంద్రనాథ్, కార్యదర్శులుగా జి. తిప్పేస్వామి, ఎస్.పార్వతి, జి బసన్నలను, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎన్. స్వామినాథరెడ్డి, వై కృష్ణలను, జిల్లా కౌన్సిలర్లుగా ఆర్.శ్రీనివాసులు బి .ఆర్. సురేష్, పి మాధవిలత. ఎస్.పార్వతి, హాలకుందప్ప ,కే మనోహర ,కే గంగాధర, జిబసన్న తదితరులను ఏకగ్రీవంగాఎన్నుకున్నట్టు జిల్లా ఉపాధ్యక్షులు తెలిపారు.

## మండలంలో పలుగ్రామాల్లో జోరుగా జూదం

**- పట్టించుకోని అధికార గణం - పోలీసుల కనుసన్నల్లో పేకాట**
**- పోలీసులతో లాలూచీ కుదుర్చుకున్న పేకాట రాయుళ్లు**

బ్రహ్మ సముద్రం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త




మండల పోలీస్ స్టేషన్ దృశ్యం

మండల పరిధిలోని పలు గ్రామాల్లో జూదం మాఫియా విచ్చల విడిగా జోరందుకుంది. మండలంలో దాదాపు 5 నుంచి 10 గ్రామాల్లో పేకాట విచ్చలవిడిగా ఆడుతున్న పోలీసు అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. పలు గ్రామాల్లో జూదం బారిన పడి జూదాలకు అలవాటు పడి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడిన పరిస్థితిలో కనిపిస్తున్నాయి. కానీ పోలీసు అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో మునిగి పోతున్నారు. తమకేమీ తెలియనట్టుగా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనీ ప్రజలు వాపోతున్నారు మండలం కేంద్రంలోని బహిరంగంగా జూదం ఆడుతున్న వారిపై చర్యలేవి ఇప్పటి కైనాపోలీసులు చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి అధికారులకు అందతో పేకాట, జూదం, మట్కా లు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా సాగుతోంది. ఇది చూసిన మండలంలోని పలువురు ప్రజలు జూదం పై చర్యలు తీసుకునే అధికారులే లేరా అని ప్రజలు వాపోతున్నారు.

## మంచానికి పరిమితమయ్యి.. పించన్ ఇప్పించండి

కంబదూరు , సెప్టెంబర్ 04, ప్రభాతవార్త



వృద్ధుడిని పరామర్శిస్తున్న ఎరుకల సంఘం మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు

మండలంలోని అండేపల్లి గ్రామంలో ఎరుకుల నారాయణప్ప అను నతడు గత 6 నెలలుగా కాళ్ళు చేతులు చొచ్చుపడి మంచా నికే పరిమతమయ్యారు.. కాల కృత్యాలు కూడా తీర్చుకోవడానికి చేతకాని నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. కావున దయతల చి కళ్యాణదుర్గం ఎంఎల్ఏ అవిలినేని సురేంద్ర బాబు, స్థానిక అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ,విచారణ చర్యలు చేపట్టి న్యాయం చేయాలని కంబదూరు మండల ఎరుకుల సేవా సంఘం అధ్యక్షుడు ములకనూరు ఎరుకుల సుబ్బరాయుడు డిమాండ్ చేశారు.

## రేషన్ స్మార్ట్ కార్డులు వచ్చేసాయ్

గుమ్మఘట్ట సెప్టెంబర్ 04 ప్రభాతవార్త



రేషన్ స్మార్ట్ కార్డులు కార్యాలయం లోకి అందజేస్తున్న దృశ్యం

రేషన్ స్మార్ట్ కార్డులు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కార్యాలయానికి గురువారం చేరుకున్నాయి మండలంలోని సుమారు 16026 రేషన్ కార్డులు లబ్దిదారులకు స్మార్ట్ కార్డులు క్యూఆర్ కోడ్ కుటుంబ యజమాని ఫోటో మాత్రం ఉంది కుటుంబం వివరాలు తో నూతనంగా ఎన్నడూ లేని విధంగా ప్రత్యేకంగా రూపొందించిన రేషన్ స్మార్ట్ కార్డులు అందుబాటులోకి వచ్చాయని గ్రామ సచివాలయం సిబ్బంది ద్వారా లబ్ధిదారులకు త్వరలోనే అందజేస్తామని తహాశీల్దార్ రజాక్ వలి తెలిపారు.

## మరిన్ని ఉత్తమ అవార్డులు సాధించాలి

డి.హిరెహాళ్ సెప్టెంబరు 4 ప్రభాతవార్త



ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డుకు ఎంపికైన సునీత

జిల్లా వ్యాప్తంగా 2025 సంవత్సరంకు ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో చోటు దక్కించుకున్న ఉత్తమ ఉపాధ్యాయురాలు గణితం టీచర్ కె.ఆర్.సునీత భవిష్యత్తులో మరెన్నో అవార్డులు సాధించాలని పాఠశాల కమిటీ చైర్మన్ రాజు, యువ బృందం సభ్యులు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యా యురాలు ఉత్తమ అవార్డు ఎంపికను పురస్కరించుకొని గురువారం డి.హిరెహాళ్ మండలం వసగుడం గ్రామానికి చెందిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్య కమిటి ఛైర్మన్ తోపాటు గ్రామ యువత భీమ, మంజునాథ్, గ్రామ ప్రజలు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన ఆ పాఠశాల గణితం ఉపాధ్యాయురాలకు అవార్డు రావడం ఎంతో సంతోషకరమని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు ఎంపికైన ఉపాధ్యాయురాలు మండల పరిధిలోని హోసగుడం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం ఉపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామానికి చెందిన ప్రజలు, యువత ఆమె కృషికి, ఓర్పుకు, జ్ఞానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును ఉన్నత స్థాయిలో తీర్చిదిద్ది తల్లి దండ్రుల మన్ననలు కూడా పొందాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు అవార్డుకి ఎంపికైన సిద్దేశ్వర స్వామి

కంబదూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త



ప్రధానోపాధ్యాయుడు సిద్దేశ్వర స్వామి

కంబదూరు మండల కేంద్రం విద్యాధికారి కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న సిద్దేశ్వర స్వామి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు అవార్డుకు ఎంపికయ్యారు. ఈమేరకు గురువారం మండల విద్యాధికారి కార్యాలయం అధికారులు మీడియాకు తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ అవార్డులను అందజేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. నేడు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దేశ్వర స్వామి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా కంబదూరు మండల విద్యాధికారులైన ఉమాపతి, మదన్ మోహన్, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు అవార్డు గ్రహీత సిద్దేశ్వర స్వామిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## రోషన్ మసీదులో అన్నదానం

గుత్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

మహమ్మద్ప్రవక్త 1500 జన్మదినాన్ని పురస్కరించుకుని, మిలాద్ ఉన్ నబీ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గుత్తి ఆర్ఎస్లో వున్న సున్ని రోషన్ మసీద్లో గురువారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముతవల్లి ఖాజాఖాన్, కార్యదర్శి కలంధర్, కోశాధికారి మస్తాన్వలీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం

గోరంట్ల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల దృశ్యం

మండలంలోని పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాన్ని గురువారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఈ ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం నాడే నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రల్లో తరగతులకు వెళ్లి పాఠాలు బోధించి అలరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాలలోని ఉపాధ్యాయులు అందరిని శాలువాలు తాంబూలంతో సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రామాంజులు ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనం గురించి అన్ని వృత్తులకు మూలమైన గురువు విశిష్టత గురించి తెలియచేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించినటువంటి విద్యార్థులకు శుభాభినందనలతో పాటు ఆశీస్సులు అందించారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు దక్కించుకున్న...ప్రైమరీ స్కూల్ టీచర్

**-పాలసముద్రం ప్రైమరీ స్కూల్ టీచర్ నీలం అశోక్కు దక్కిన అవకాశం**



రాష్ట్ర ఉత్తమ అవార్డుకు ఎంపికైన టీచర్

గోరంట్ల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గోరంట్ల మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా పాలసముద్రం మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం అశోక్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మండల విద్యాశాఖ అధికారులు, మండల యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియచేశారు.

## బార్ ఏర్పాటుకు రీ నోటిఫికేషన్

**- ఎక్సైజ్ సిఐ ఉమాదేవి**



గుత్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

గుత్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గుత్తి మున్సిపాలిటీలో బార్ ఏర్పాటు చేసేందుకు రీ నోటిఫికేషన్ జారీ అయినట్లు ఎక్సైజ్ సిఐ ఉమాదేవి తెలిపారు. ఈ నెల 14వతేదీ గడువులోగా ఔత్సాహికులు ఆన్లైన్, ఆఫ్లైన్, హైబ్రిడ్ పద్ధతులలో తమ దరఖాస్తులను సమర్పించాలన్నారు. 15న జిల్లా కేంద్రంలో ఈఎస్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో బార్ను కేటాయించడం జరుగుతుందని సిఐ తెలియచేశారు.

## యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తే చర్యలు

గుత్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

యూరియాను రైతులకు అధిక ధరలకు విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా చట్టపరమైన చర్యలు తప్పవని విజిలెన్స్ డిఎస్పి నాగభూషణ హెచ్చరించారు. గుత్తి పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను అధికారులు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిల్వల్లో తేడా వున్నందున 4.33 లక్షల విలువైన ఎరువుల విక్రయాలను నిలిపివేశారు. యూరియా బస్తా 266 రూపాయలకంటే అధికంగా అమ్మరాదని ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో సిఐ శ్రీనివాసులు, స్థానిక ఏడిఏ వెంకటరాముడు, ఏఓ ముస్తాక్అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

గుంతకల్లు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త




కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ గోపాల్

పట్టణంలోని శ్రీశంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ గోపాల్, ప్రిన్సిపాల్ సురేష్బాబు మాట్లాడుతూ గురువులు సమాజానికి దిక్సూచి లాంటి వారన్నారు. విద్యార్థులను సరైన మార్గంలో నడిపించడానికి వారు చేసే కృషి వెలకట్టలేనిదన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, సర్వేపల్లి రాధాకృష్ణన్ ఓ మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదన్నారు. అంతకుముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు టి.వెంకటరమణ, బి.క్రిష్ణయ్య, డాక్టర్ పి.గోపి, డాక్టర్ కె.నటరాజ్, కురుపాటి రాకేష్, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ అమీర్, వెంకటసుబ్బమ్మ, వైశాలి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డుకు ఎంపికైన కోనంకి శ్రీధర్

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :



కోనంకి శ్రీధర్ ,వెంకటేశులు

కళ్యాణదుర్గం శ్రీ విరక్తి గవి మఠం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర ఉపన్యాసకులుగా పనిచేస్తున్న కోనంకి శ్రీధర్ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డుకు ఎంపికయ్యారు. అలాగే కళ్యాణ్ దుర్గం మండలం పాలవాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డుకు ఎంపికయ్యారు. కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన అధ్యాపకులకు అవార్డులు రావడం పట్లా సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.



అన్నదానం చేస్తున్న దృశ్యం

# గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.65 కోట్లు విడుదల

**-ఉరవకొండ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్**

ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



ఉరవకొండ ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం 1,65,43,635 రూపాయలు విడుదల చేసిందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులకు వివరాలను వెల్లడించారు. ఇందులో బేసిక్ గ్రాంటు 66,17,465 రూపాయలు, టైడ్ గ్రాంటు 99,26,170 రూపాయలు ఉందన్నారు. ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీకు 55,39,675 రూపాయలు, ఆమిద్యాల పంచాయతీకు 15,36,820 రూపాయలు, బూదగవి పంచాయతీకు 4,16,261 రూపాయలు, చిన్నముష్టూరు పంచాయతీకు 3,88,022 రూపాయలు, ఇంద్రావతి పంచాయతీకు 2,43,777 రూపాయలు, లత్తవరం పంచాయతీకు 3,63,561 రూపాయలు, లత్తవరం తండాకు పంచాయతీకు 1,95,964 రూపాయలు, మోపిడి పంచాయతీకు 5,03,145 రూపాయలు, నెరమెట్ల పంచాయతీకు 4,33,372 రూపాయలు, నింబగల్లు పంచాయతీకు 6,84,919 రూపాయలు, పెద్దకొకుంట్ల పంచాయతీకు 19,71,046 రూపాయలు, పెద్దముష్టూరు పంచాయతీకు 3,86,606 రూపాయలు, రాకెట్ల పంచాయతీకు 12,23,286 రూపాయలు, రాయంపల్లి పంచాయతీకు 3,57,791 రూపాయలు, రేణుమాకులపల్లి పంచాయతీకు 3,29,882 రూపాయలు, షేక్షానుపల్లి పంచాయతీకు 11,14,293 రూపాయలు, వెలిగొండ పంచాయతీకు 3,79,963 రూపాయలు, వ్యాసాపురం పంచాయతీకు 3,44,609 రూపాయలు విడుదలయ్యాయన్నారు. ఇందులో టైడ్ గ్రాంటును పారిశుద్ధ్యం, తాగునీటికై, బేసిక్ గ్రాంటును ఇతర అవసరాలకు వినియోగించుకోవాల్సి ఉంటుందని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ వివరించారు.

## రాకెట్లలో డెంగ్యూ జ్వరంతో ఆరేళ్ళ బాలుడు మృతి

**-అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసిన తనీష్**

ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన బాలుడు తనీష్ (ఫైల్ఫోటో)

మండల పరిధిలోని రాకెట్ల గ్రామానికి చెందిన హరిజన రామాంజినేయులు, సుభాషిణి దంపతుల రెండవ కొడుకు తనీష్ (6) డెంగ్యూ జ్వరంతో గురువారం మృతి చెందాడు. 6 రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న తనీష్ను తల్లిదండ్రులు తొలుత స్థానిక పీహెచ్సీలో ఆపై ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో చేర్పి చికిత్స చేయించగా రక్తంలో ప్లేట్లెట్ల సంఖ్య తగ్గిపోయాయని మెరుగైన చికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించి జిల్లా కేంద్ర ఆసుపత్రికి రెఫర్ చేశారు. దీంతో బాలుడు తనీష్ను ఈనెల 2వ తేదీన అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ గురువారం మధ్యాన్న 12.30 గంటల ప్రాంతంలో మరణించాడు. దీంతో తల్లిదండ్రులు బోరున విలపించడం అందరినీ కలిచివేసింది. బాలుడి మృతదేహాన్ని రాకెట్లకు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.

## ఉరవకొండ అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్గా ఎన్.విజయభాస్కర్

**- అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

ఉరవకొండ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



ఉరవకొండ మార్కెట్ యార్డు పరిపాలన భవనం



మార్కెట్ యార్డు ఛైర్మెన్ ఎన్.విజయభాస్కర్

ఉరవకొండ అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ఛైర్మెన్గా మండల పరిధిలోని షేక్షానుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నరిశెటి విజయభాస్కర్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం గురువారం 18 మార్కెట్ కమిటీలకు ఛైర్మెన్లను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులను విడుదల చేసింది. పార్టీ ఉరవకొండ మండల అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్.విజయభాస్కర్కు సౌమ్యుడిగా, మృధుస్వభావిగా పార్టీలోనే కాకుండా ఇతర పార్టీల్లోనే మంచి పేరు ఉంది. ఆయన నియామకంపై తెలుగుదేశం పార్టీ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా ఎన్.విజయభాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్కళ్యాణ్, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను అందరినీ కలుపుకొని సమర్థవంతంగా నిర్వహిస్తునన్నారు.

**ఇప్పటి వరకు మార్కెట్ కమిటీ ఛైర్మెన్లుగా పనిచేసింది వీరే :** ఉరవకొండ అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ఛైరెమ్లన్లుగా పనిచేసిన వారి వివరాలిలా ఉన్నాయి. అధికారుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...ఉరవకొండకు చెందిన దండా నారాయణస్వామి 1978 నుండి 1980 వరకు తిరిగి 1985 నుండి 1987 వరకు పనిచేశారు. ఉరవకొండకు చెందిన బుక్కిట్ల అశోక్ 1993 నుంచి 1995 వరకు, ఆమిద్యాలకు చెందిన వేలూరి కొండప్ప 1998 నుంచి 2001 వరకు, రేణిమాకులపల్లికు చెందిన దేవినేని పురుషోత్తం 2004 నుంచి 2005 వరకు పనిచేశారు. ఆమిద్యాలకు చెందిన బి.సి.మారెన్న 2006 నుంచి 2009 వరకు, జరుట్ల రాంపురంకు చెందిన ఎం.వెంకటరమణ యాదవ్ 2011 నుంచి 2014 వరకు, రాయంపల్లికు చెందిన రేగటి నాగరాజు 2019 ఫిబ్రవరి నుంచి ఆగస్టు వరకు, హోతూరుకు చెందిన బోయ సుశీలమ్మ 2020 నుంచి 2022 వరకు తిరిగి 2023 నుంచి 2024 వరకు పనిచేశారు.

## సాయి విజ్ఞాన్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

నగరంలోని మూడవ రోడ్లో గల సాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఎస్కే యూనివర్సిటీ మాజీ రిజిస్టర్ సుధాకర్ బాబు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయ ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాలలో సుధాకర్ బాబును , ఇతర ఉపాధ్యాయులను పాఠశాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు..



# బాలికలు విద్యలో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు

## - ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మినారాయణమ్మ - ఖాదర్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సంకల్ప కార్యక్రమం



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మినారాయణమ్మ



హాజరైన బాలికలు.

పామిడి, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త

శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకెళ్తున్న పోటీ ప్రపంచంలో బాలికలు విద్యలో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మినారా యణమ్మ పేర్కొన్నారు. బాల్య వివాహాల నిరారణపై ప్రత్యేక దృష్టిని సారించాలన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు మండల పరిదిలోని ఖాదర్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మినారాయణమ్మ ఆద్వర్యంలో గురువారం సంకల్ప కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల తల్లి దండ్రులు వారిని భారంగా చూడకుండా విద్యనభ్యశించటానికి ప్రోత్సహిస్తూ మనోస్తైరాన్ని నింపినప్పుడే వారంతా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని అందువల్ల బాల్య వివాహాల నిర్మూలను ప్రతిఒక్కరూ కృషి చేయాల న్నారు. బాలికలకు ఏవైనా సమస్యలు ఉత్పన్నమై నప్పుడు ఫిర్యా ధుల బాక్స్‌లో సమస్య తీవ్రతను వివరిస్తూ లిఖిత పూర్వకంగా అందులో పొందుపరచాలని, 18 ఏళ్ళు పూర్తి అయ్యేవరకు వివాహం చేసుకో కూడదని, ఎలాంటి ముప్పు వాటిల్లినా.. హక్కులకు భంగం కలిగినా.. వెంటనే హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ప్రస్తుత వాతా వరణ మార్పు ల నేపద్యంలో సీజనల్ వ్యాధులు సంభవించే ప్రమా దం ఉందని ఈక్రమంలో ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకోవటం ద్వార ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చని లక్ష్మినారాయ ణమ్మ తెలియజేశారు. ఈకార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్‌వాడి కార్యకర్త, ఆరోగ్య సిబ్బంది, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్‌లో అంబరాన్నంటిన వినాయకుని నిమజ్జనం వేడుకలు







వినాయకుని నిమజ్జనం దృశ్యాలు

అనంతపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

వినాయక చవితిని పురస్కరి ంచుకొని పామిడి మండలం గజరాంపల్లి గ్రామం వద్ద వున్న వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్‌లో వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి 9 రోజుల పాటు పూజా కార్యక్ర మాలను ఘనంగా నిర్వహిం చారు. గురువారం వినాయకుని నిమజ్జనం కార్యక్రమం వ్యాలీ గ్రీన్ గార్మెం ట్స్ ఇండస్ట్రీలోని భక్తాదుల నడుమ అంబరాన్నంటింది. భక్తుల కోలాహలం నడుము మా అండ నీవేనయ్యా ఓ బొజ్జ గణపయ్య అంటూ బై బై గణేశ అంటూ వినాయకుని నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ అధినేత్రి పెరుమాళ్ళ మమతారెడ్డి, పెరుమాళ్ళ జీవానందరెడ్డిలు హాజరయ్యారు. భక్తి పాటలతో ఆనంద ఉత్సవంలో వినాయకుని నిమజ్జనం వేడుకలు అంబరాన్నంటాయి.

# రైతుపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం..సమన్వయకర్త శైలజనాథ్



మాట్లడుతున్న సమన్వయకర్త శైలజనాథ్

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు కు రైతుల సమస్యలను వినపడేలా రైతు పోరు కార్యక్రమాన్ని ఈ నెల 9న విజయవంతం చేద్దామని మాజీ మంత్రి శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ పిలుపునిచ్చారు.గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని నియోజకవర్గం వైయస్సార్సీ పార్టీ కార్యాలయంలో వైసీపీ శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.రైతుపోరు కార్యక్రమానికి జనసమీకరణ,పార్టీ బలోపేతం గ్రామ కమిటీల నియామ కాల పై నియోజకవర్గంలోని 6 మండలాల కన్వీనర్లు,జిల్లా వైసీపీ అనుబంధ సంఘాలఅధ్యక్షులు కార్యదర్శలు,సీనియర్ నాయకులు,జడ్పి టీసీలు, ఎంపీటీలు,నాయకులు,కా ర్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతూ ప్రస్తుతం చంద్రబాబునాయుడు వ్యవసా యాన్ని నిర్లక్ష్యం చేస్తునారని,రైతుల పట్ల బాధ్యతతారహితంగా ప్రవర్తస్తున్నారని విమర్శించారు.రైతులకు యూరియా కోసం క్యూలో నిలబడే పరిస్థితి రావడం రాష్ట్రానికి దౌర్భాగ్యకరమని అన్నారు.తప్పుడు వార్తలు సృష్టిస్తే మీ అంతుచూస్తాం అని చంద్రబాబు చేసిన వాఖ్య సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానిక ఎమ్మెల్యే వారిసమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు.ఈ నెల 10న ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు జిల్లా పర్యటనకు వస్తు న్నారు. ఆయనకు రైతుల సమస్యలను తెలియ జేసేవిద ధంగా రైతు పోరు కార్య క్రమా న్ని విజ య వంతంచేయాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమం లో వారితోపాటు వైసీపీ సీని యర్ నాయకులు నార్పల సత్య నారాయణరెడ్డి,గార్లదిన్నె నారా యణరెడ్డి, జడ్పిటీసీ నీలం భాస్కర్, మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంతురెడ్డి,శింగనమల అధ్యక్షులు పూల ప్రసాద్, సర్పంచులు పార్వతి,శ్రీనివాసురెడ్డి,నాయకులు పూలనా రాయణ స్వామి ,ముసలన్న,వైసీపీ జిల్లా జనరల్ సెక్రటరీ వరికూటి కాటమయ్య, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు అంజి,మాజీ సర్పంచు ఉట్టి కాటమయ్య, అన్నేరి ఆదినారాయణ, నరేష్,నిమ్మల భాస్కర్,కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, సత్తిరెడ్డి,తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల,ఎన్నికలకు సిద్ధం కండి

## పంచాయతీ, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు - జెడ్పీటీసీలకు ముందస్తు ఎన్నికలు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం 2026 జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు చేయబోతోంది. ప్రస్తుత పాలకవర్గాల పదవీకాలం ముగియడానికి ముందే ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన చేస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ పంచాయతీరాజ్, పురపాలక శాఖల కమిషనర్లకు లేఖలు రాశారు.

ఎన్నికల నిర్వహణకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆ లేఖలో తెలిపారు.ప్రస్తుత సర్పంచుల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగుస్తుంది. వచ్చే ఏడాది మార్చిలో నగరపాలక,కార్పొరేషన్లు, పురపాలక,మున్సి పాలిటీలు, నగరపం చాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగుస్తుంది. ఐదేళ్ల పదవీకాలం ముగి యడానికి మూడు నెలల ముందు ఎన్నికలు నిర్వహించే అవకాశం చట్టం (మున్సిపల్ కార్పొరేషన్ చట్టం1955 ప్రకారం సాధారణ స్థానికసంస్థల ఎన్నికలు సభ్యుల పదవీకాలం పూర్తయ్యే మూడు నెలల్లోపు నిర్వహించాల్సి ఉంటుంది)లో ఉంది. అందుకే జనవరిలోనే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ రాసిన లేఖ ప్రకారం ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ ఇలా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియను 2025 అక్టోబరు 15లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను అక్టోబరు 16 నుంచి నవంబరు 15లోగా సిద్ధం చేసి, ప్రచురిం చాలి. ఎన్నికల అధికారుల నియామకాన్ని నవంబరు 1 నుంచి 15లోగా పూర్తి చేయాలి. పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి నవంబరు 16 నుంచి 30లోగా పూర్తి చేయాలి. రిజర్వేషన్లు డిసెంబరు 15లోపు ఖరారు చేయాలి. రాజకీయ పార్టీలతో డిసెంబరు చివరి వారంలో సమావేశాలు నిర్వహించాలి. 2026 జనవరిలో ఎన్నికలకు నోటిఫికేషన్, అదే నెలలో ఫలితాలు ప్రకటించేలా ప్లాన్ చేశారు. గ్రామ పంచాయతీలకు 2026 జనవరి నుంచి.. జులై నుంచి ఎంపీటీసీ/జెడ్పీ టీసీలకు ఎన్నికల ఏర్పాట్లు చేసుకో వాలని సూచించారట. మొత్తం మీద వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగడం ఖాయంగా కనిపిస్తోంది.

# సాహిత్యము సైన్సు అనేవి ఒక నాణానికి రెండు ముఖాలు లాంటివి

## - ప్రొఫెసర్ ఆర్ రామకృష్ణారెడ్డి వెల్లడి

అనంతపురం, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం ప్రభుత్వ కళాశాల లోని వాణిజ్య శాఖ సమావేశ మందిరంలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఖిడాక్టర్ నాగసూరి వేణుగోపాల్ సాహిత్యంలో వైవిధ్యంఖి అని అంశం మీద సమాలోచన కార్యక్రమం జరిగింది. ప్రారంభ సమావేశంలో ఆచార్య ఆర్ రామకృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ సాహిత్యం ,సైన్స్ అనేవి భిన్నాంశాలు కాదని, ఒక నాణేనికి రెండు ముఖాలు అని వ్యాఖ్యానించారు వేణుగోపాల్ గారి సాహిత్యంలోని జరిగిన పరిశోధనల్లోని అనేక అంశాలను వివరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పూజారి పద్మశ్రీ సాహిత్యము సమాజానికి చూపు వంటిదని సైన్సు ఆలోచన వంటిదని విశ్లేషించారు. బుధవారం జరిగిన ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ బి హేమమాలిని నాగసూరి వేణుగోపాల్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ గా సాహిత్య పరిశోధకుడిగా అనేక పాత్రల నిర్వహించిన తీరుని వివరించారు.తొలి సమావేశంలోఖి పప్పూరి రామాచార్యులుఖి అనే అంశం మీద అంకే శ్రీనివాసులు మాట్లడుతూ రాయలసీమ అభివృద్ధి కోసం పప్పూరు రామాచార్యులు గారు చేసిన అవిరాల కృషి గురించి వివరించారు. సిగ్నేచర్ టూన్ అనే అంశం మీద తూముచెర్ల రాజారాం గ, ఖిసాహితీ స్పర్శ మరియు సాహితీ వీక్షణంఖి అనే అంశం మీద డాక్టర్ బి హేమమాలిని, ఖివిద్వాన్ విశ్వం అనే అంశం మీద డాక్టర్ అప్పిరెడ్డి హరినాథరెడ్డిఖి తదితరులు ఉపన్యాసం చేశారు. తొలి సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ తాళంకి జీవన్ కుమార్ గారు నాగసూర్ వేణుగోపాల్ గారి సాహిత్యంలోని అనేక మోలిక అంశాలను వివరించారు.భోజనానంతర సమావేశంలో డాక్టర్ ఎమ్ ప్రగతి మాట్లాడుతూ సాహిత్యము మరియు సైన్స్ సామాజిక పురోభివృద్ధికి దోహదం చేస్తాయని చెప్పారు. జన మాధ్యమాలలో తెలుగు భాష భిన్న రూపాలను సంతరించుకుంటున్న తీరుని నాగసూర్ వేణుగోపాల్ గారు గుర్తించి నిర్దిష్టంగా విశ్లేషించారని హారిక కుసుమ్ వ్యాఖ్యానించారు. అనేకమంది మహనీయుల గురించి డాక్టర్ జి ఎల్ ఎన్ ప్రసాద్ గారు ఉపన్యాసం చేశారు. సైన్స్ అనేది అర్థం కాని విషయం కాదని, సామాజిక ప్రగతికి రహదారి వంటిదని గేయానంద్ ఉపన్యాసం చేశారు.కార్యక్రమంలో అధ్యాపకులు మాధవి లత డాక్టర్ గేశ్వర్ నాయుడు, డాక్టర్ అంకే మదన్ మోహన్ తదితరులు విద్యార్థులు సాహిత్య అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



సర్వేపల్లి రాధా కృష్ణ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

నగరంలోని బచ్చన్ పాఠశాలలో గురువారం ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహి ంచారు. డీఆర్ సర్వేపల్లి రాధా కృష్ణ జయంతి సందర్భంగా వారిని స్మరించుకొని వారి కల్ల కలలను సాకారం చేసేందుకు కృషి చేస్తామని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పి ంచారు. పిల్లలు ఉపాధ్యాయుల వేషధారణ మరియు ఉపాధ్యాయుల ఆట పాటల నడుమ గురువుల పట్ల గల అపారమైన గౌరవం మరియు అభిమానాన్ని ప్రదర్శించార ఉపాధ్యాయినిలకు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి జ్ఞాపికలను అందజేశారు. యాజమాన్యం వారి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అనాధ కుటుంబానికి అండగా నిలిచిన నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్



అనాధ కుటుంబానికినిత్యావసర సరుకులు అందిస్తున్న నిర్మలా పురుషోత్తం

అనంతపురం సిటీ ,సెప్టెంబర్ 4.ప్రభాతవార్త.

తల్లిదండ్రులు లేని ముగ్గురు చిన్నారులను పోషించేందుకు నానమ్మ పడుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకున్న నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్. నిర్మలా పురుషోత్తం వారికి అవసరమైన నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందిి ంచి అండగా నిలిచారు. నగరంలోని గణే నాయక్ కాలనీకి చెందిన లక్ష్మమ్మ కుమారుడు లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ ప్రమాదంలో మృతి చెందగా, ఆమె కోడలు కొంతకా లానికే ముగ్గురు పిల్లలను వదలి వేసి వెళ్ళిపోయింది. దీంతో ఆ చిన్నారుల పోషణకు వృద్ధురాలు పడుతున్న ఇబ్బందులు పత్రికలలో రావడంతో విష యం తెలుసుకున్న నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ నిర్మలా పురుషో త్తం గురువారం తమ కార్యాలయంలో వారి కుటుంబానికి అవసరమైన నిత్యావసర సరుకులు, చిన్న పిల్లలకు స్కూల్ బ్యాగ్ లతోపాటు రూ.5 వేలఆర్థిక సాయం అందించారు. భవిష్యత్ లో తమ సంస్థ తరపున వారి కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# సాయి విజ్ఞాన్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త నగరంలో మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో గురువారం ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ డా.కె. సుధాకర్ బాబు, పాఠశాల డైరెక్టర్లు ఎం.పీ.శ్రీనివాసులు, .సి కరుణాకర్ బాబు, ప్రధానోపాధ్యాయురాలు లావణ్య రామ్ హాజరయ్యారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు యాక్టివిటీస్ మరియు గేయలతో గురువుల పట్ల తమ గౌరవాన్ని వ్యక్తపరిచారు. అనంతరం కేక్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని ముగించారు.

# మధ్యప్రదేశ్, ఏసిఏ ప్రెసిడెంట్ జట్ల విజయం



ఏసిఏ ప్రెసిడెంట్,ఏసిఏ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 4.ప్రభాతవార్త.

అనంతపురం ఆర్డీటీ క్రీడా మైదానంలో జరుగుతున్న అండర్ 19 క్రికెట్ టోర్నీలో గురువారం మధ్యప్రదేశ్, ఏసిఏ ప్రెసిడెంట్ జట్లు విజయం సాధించాయి. ఏసిఏ కార్యదర్శి జట్టు ఏసిఏ ప్రెసిడెంట్ జట్ల మధ్య ఆర్సిజీ గ్రౌండ్ లో జరిగిన మ్యాచ్ లో ప్రెసిడెంట్ జట్టు తొలుత బ్యాటిఁగ్ చేసి 49.1 ఓవర్లలో 232 /10 చేసింది.ఇందులో ప్రనీత్ పావన్ 68 బంతులలో 65 పరుగులు, లోహిత్ లక్ష్మి నారాయణ 78 బంతుల 41 పరుగులు సాధించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఏసిఏ కార్యదర్శి జట్టు 30.4 ఓవర్లలో 161 పరుగులకే ఆలౌట్ అయ్యింది. హ్రితిక్ వర్మ 56 బంతుల 70 పరుగులు చేయగా ,బౌలర్లు సాయి చరణ్ 4,సయ్యద్ షావుల్ హమీద్ 5 లు విజృంభించడంతో 71 పరుగుల తేడాతో ఏసిఏ ప్రెసిడెంట్ విజయం సాధించింది. అదే విధంగా ఏసిజి గ్రౌండ్ లో మధ్యప్రదేశ్ బరోడ మధ్య జరిగిన మ్యాచ్‌లో మధ్యప్రదేశ్ జట్టు విజయం సాధించింది.తొలుత బ్యాటిం గ్ చేసిన బరోడా జట్టు 45.4 ఓవర్లలో 178/10 సాదించగా మధ్యప్రదేశ్ జట్టు 45.4 ఓవర్ల లో 182/8 సాధించి విజయం సాధించింది.

# శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా దండు శ్రీనివాసులు



దండు శ్రీనివాసులు

శింగనమల సెప్టెంబర్ 04 ప్రభాతవార్త శింగనమల మార్కెట్ యార్డు ఛైర్మేన్ గా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ తనకు శింగన మల మార్కెట్ యార్డు ఛైర్మేన్ పదవిని కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి,మంత్రి నారా లోకేష్ కి,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి,ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ కి మరియు టిడిపి నాయకులకు, కార్యకర్తలకు అందరికి తన ప్రత్యేక కృతజ..తలు తెలియజేశారు.

# లింగవివక్షతపై అవగాహన

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణం టైలర్స్‌కాలనీ, త్రిబుల్ఎస్ హై స్కూల్‌లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం లింగ వివక్షతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ ఎస్.షాజిదబేగం మాట్లాడుతూ లింగవివక్షతపై ఈ నెల 2 నుండి 12వతేదీ వరకు పది రోజుల పాటు వివిధ అంశాలపై, అదేవిధంగా ప్రధానమంత్రి కౌశల్ వికాస్, హెల్త్ అండ్ న్యూట్రిషన్ ప్రోగ్రామ్స్‌పై ప్రతిరోజూ క్యాలెండర్ వారిగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఆడపిల్లలు తగ్గిపోతే సమాజంలో అసమానత్వం పెరుగుతుందన్నారు. దీని ప్రభావం భవిష్యత్తు తరాలపై వుంటుందన్నారు. వివాహ సమస్యలు, మహిళలపై హింసలు ఎక్కువగా ఉంటాయన్నారు. కావున లింగ నిర్ధారణ పరీక్షలు నిషేధించాలని, ఆడబిడ్డ పుట్టుకను గౌరవించడం మరియు సమాన అవకాశం కల్పించడం మన అందరి బాధ్యతని, ఆడపిల్ల పుట్టుకను రక్షించడం అంటే సమాజ భవిష్యత్తును రక్షించడమే అని అందరం కలిసికట్టుగా లింగ సమానత్వం మెరుగుపరచడానికి కృషి చేద్దామని ఆమె తెలియచేశారు. ఈ కార్యక్రమంలో త్రిబుల్ఎస్ హై స్కూల్ హెడ్ మాస్టర్ కె.సూర్యనారాయణరెడ్డి, సూపర్‌వైజర్లు బి.లక్ష్మీదేవి, పి.ఉమాదేవి, కె.రామలక్ష్మి, జీఎంఎస్‌కె, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనరుబాలుడు ఆత్మహత్య కేసులో నలుగురికి రిమాండ్



సిఐ పుల్లయ్య ఫల్ ఫోటో

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్ పరిదిలోని కొట్టాలపల్లి కి చెందిన కుంచపు భరత్‌కుమార్ 2022 సంవత్సరం ఏప్రేల్ ల్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలిసిందే,ఆత్మహత్యకు ప్రేరేపిం చిన నలు గురి నిందుతులను సిఐ పుల్లయ్య అరెస్ట్ చేసి రిమాండుకు పంపారు అరెస్ట్ చేసినవారిలో దందేలు వెంకటేష్ (22) అలియాస్ వెంకి తండ్రి వెంకటరాముడు బుక్కరాయసముద్రం,రెండవ నిందుతుడుగుత్తి బాలాజీ (23) తండ్రి శ్రీరాములు బుక్కరాయసముద్రం మిగిలిన ఇద్దరు మైనర్లు.

## సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉంది సిఐ పుల్లయ్య

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉందని బుక్కరాయసముద్రం సిఐ పుల్లయ్య తెలిపారు.యాక్ట్ అమల్లో ఉన్నప్పుడు బహిరంగ సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించరాదు ఈ యాక్ట్ సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది వివిద రాజకీయపార్టీలు,ప్రజాసంఘాలు, కులసంఘాలు, ప్రజలు అందరు గమనించాలని ఆయన తెలిపారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన



రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

శింగనమల, సెప్టెంబర్ 04 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో నగరం లోని శ్రీనగర్ కాలనీ లో ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్ వద్ద గురువారం ఏర్పాట్లను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్. టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, టిడిపి సీనియర్ నాయకుడు శాశ్వత సభ్యత్వ సభ్యుడు జిల్లా తెలుగు దేశం పార్టీ మాజీ లీగల్ సెల్ కార్యవర్గ సభ్యుడు యాట వెంకటసుబ్బన్న. మరియు టిడిపి నాయకులు భాగ్యలక్ష్మి రెడ్డి. బేల్దారి వెంకటేశు తదితరులు పరిశీలి ంచారు. ఈ సందర్బంగా వారు మ్యాప్ ద్వారా ఏర్పాట్లను పరిశీలించి వివరా లను ఆరా తీశారు. హెలిప్యాడ్, సభాస్థలి, పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ధర్మవరంలో రౌడీషీటర్ దారుణ హత్య...!

**( మొదటి పేజీ తరువాయి )** రేగాటిపల్లి పొలాల్లో ధర్మవరం మండలం దర్శనమల గ్రామానికి చెందిన ఓ మహిళను ఆటోలో తీసుకెళ్లి తన కామ వాంఛ తీర్చడానికి సహకరించలేదని అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో లోకేంద్ర ప్రధాన నిందితుడు. 2019 సంవత్సరంలో పటణంలోని ఎన్టీఆర్ సర్కిల్ హోంగార్డ్ నాగభూషణంపై దాడి చేసిన సంఘటనలో కూడా ప్రధాన నిందితుడు. మృతుడు చాలా కేసుల్లో నిందితుడుగా ఉండటంతో పోలీసులు రౌడీషీట్ తెరిచారు. మృతుడుకి ఇంకా వివాహం కాలేదు. మృతుడు తండ్రి భైరవుడు కొత్తపేటలో బొప్పాయి కాయలు అమ్ముకుంటూ జీవిస్తున్నాడు. గతంలో కొత్తపేటలో నివసించే తలారి లోకేంద్ర ప్రస్తుతం కేతిరెడ్డికాలనీ ఎల్ 2లో నివసిస్తున్నాడు.

కాని ప్రతిరోజు కొత్తపేటలోనే ఉదయం నుంచి రాత్రి వరకు ఉండేవాడు. గంజాయి తాగుతూ జులాయిగా తిరుగుతూ ఉండేవాడు. హత్య జరిగిన సంఘటన స్థలానికి ఇన్చార్జ్ సిఐ నాగేంద్రప్రసాద్ చేరుకుని హత్య జరిగిన తీరును పరిశీలించారు. సీసీ ఫుటేజీని సేకరించి హత్య చేసిన వారి కోసం గాలిస్తున్నారు. మృతుడు తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. .. లోకేంద్రను హత్య చేసింది వారేనా ...!.. గతంలో ఆటో బాడుగ డబ్బుల కోసం వీరారెడ్డి అనే వృద్ధుడిని తలారి లోకేంద్ర రైల్వే స్టేషన్ ప్రాంగణంలో బండరాళ్లతో మోది హత్య చేశాడు. ఇది జీర్ణించుకోలేని వృద్ధుడి కుమారులే మృతుడు లోకేంద్ర పై కక్షపెంచుకొని ఇప్పుడు హత్య చేశారా అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. తండ్రి వీరారెడ్డి హత్య జరిగినప్పటి నుంచి పలుమార్లు రౌడీషీటర్ తలారి లోకేంద్ర తండ్రి భైరవుడు దగ్గరకి వెళ్లి వృద్ధుడి కుమారులు నీ కుమారుడు లోకేంద్రని ఎప్పుడైనా మేమే చంపుతాం... అని... ఎన్నిరోజులు దాక్కుంటాడో చూద్దామంటూ పలుమార్లు హెచ్చరించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ప్రస్తుతం వృద్ధుడి కుమారులే హత్య చేశారా లేదా ఇంకా ఎవరైనా హత్య చేశారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ..గంజాయి మత్తులో సైకో పనులు...! ధర్మవరంలో గురువారం సాయంత్రం హత్యకాబడిన లోకేంద్ర గంజాయికి బానిసగా మారి గంజాయి మత్తులో అనేక అఘాయిత్యాలకు పాల్పడడమే కాకుండా హత్యలకు సైతం పాల్పడ్డాడు. గతంలో రేగాటిపల్లి పొలాల్లో హత్య కాబడిన ధర్మవరం మండలం దర్శనమల గ్రామానికి చెందిన మహిళను తన కామ వాంఛ తీర్చుకోవడానికి సహకరించలేదని ఆ మహిళ వక్షోజాలను కత్తితో కోసి వేసినట్టుగా మృతుడు తన మిత్రులకు గతంలో తెలియజేశాడన్నారు. అంతేకాకుండా రైల్వే స్టేషన్ ప్రాంగణంలో అర్ధరాత్రి వీరారెడ్డి అనే వృద్ధుడు ఆటో బాడుగలో 15 రూపాయలు తక్కువగా ఇచ్చినందుకు బండరాలతో మోది హత్య చేశాడు. అంతేకాకుండా వివాహం కూడా లేని లోకేంద్ర అనేక అఘాయిత్యాలకు పాల్పడుతుండేవాడని లోకేంద్ర స్నేహితులు పోలీసులకు తెలియజేసినట్టుగా సమాచారం తెలుస్తోంది. మృతుడు లోకేంద్ర గంజాయి కోసం కొత్తపేట రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు వదిలిపెట్టకుండా ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే గడిపే వాడిని కుటుంబ సభ్యులు సైతం పోలీసులకు తెలిపారు. పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు విచారణ చేపట్టినట్టు తెలుస్తోంది.

# రజకుల ఆకాంక్ష సభ-2 విజయవంతం చేద్దాం

## - రజక కార్పొరేషన్ డైరెక్టర్ వై.రామాంజనేయులు



మాట్లాడుతున్న రామాంజనేయులు

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ఈ నెల 7వతేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు విశాఖ పట్టణంలోని చిల్డ్రన్స్ ఆడిటోరియంలో నిర్వహించనున్న రజకుల ఆకాంక్ష సభ-2ను విజయవంతం చేద్దామని రజక కార్పోరేషన్ డైరెక్టర్ వై.రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రజకుల సమస్యల పరిష్కారం దిశగా ముందడుగులు వేస్తున్న తరుణంలో రజక వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ తరుపున కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సభను రజక వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ సావిత్రి, రజక కార్పోరేషన్ డైరెక్టర్లు, మాజీ ఎంఎల్‌సి దువ్వారపు రామారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారన్నారు. రజకుల సమస్యల పరిష్కారం కోసం కీలక వేదికగా నిలిచే ఈ సభకు రజక సంఘం నాయకులు, ఉద్యోగ సంఘాలు, మేధావులు, యువత, మహిళలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో రజక సంఘం నాయకులు సుబ్బరాయుడు, నాగరాజు, నాగము నయ్య, రామకృష్ణ, శివ, మల్లికార్జున, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రమేష్‌రెడ్డి



వేడుకల్లో పాల్గొన్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణం పుట్లూరు రోడ్డులోని పద్మావతి కల్యాణమండపంలో గురువారం జరిగిన లాయర్ రామాంజనేయరెడ్డి మనవడు పుట్టినరోజు వేడుకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారిని ఆశీర్వదించారు.

# కరువు ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చింది చంద్రబాబే

**( మొదటి పేజీ తరువాయి )** వెంకటప్రసాద్ కు అభినందనలు తెలియజేస్తున్నట్లు పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి అన్నారు. టిడిపి ప్రభుత్వానికి మా ప్రాంతానికి సాగునీరు ఇస్తే మంచి పేరు వస్తుందన్న వైసిపి రెచ్చగొట్టే ప్రయత్నాలు సైతం చేసిందని విమర్శించారు. ఈ నీటి విడుదల కార్యక్రమానికి ప్రత్యక్షంగా తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని వివరించారు. పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో నల్లపురెడ్డిపల్లి గ్రామవాసులు ఎర్రబల్లి చెరువుకు నీరు ఇస్తే మా ఓట్లన్నీ టీడీపీకే వేస్తామని చెప్పారని, ఈ మేరకు టిడిపి అభ్యర్థినే వారు గెలిపించారని, వారికి ఇచ్చిన హామీ మేరకు నేడు నీటిని విడుదల చేయడం జరుగుతోందన్నారు. పులివెందుల నియోజక వర్గంతో పాటు తలుపుల మండలానికి నేటి విడుదల చేయడం సంతోషంగా ఉందని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమను సస్యశ్యామలం చేస్తున్నారని తెలిపారు. గత పులివెందుల జడ్పిటిసి ఎన్నికలలో టిడిపి జడ్పిటిసి అభ్యర్థి లతా రెడ్డి గెలుపు కోసం నల్లపరెడ్డిపల్లి, ఎర్రబెల్లి ప్రజలకు తాము హంద్రీనీవా ద్వారా నీటిని అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు నేడు ఎర్రబల్లి చెరువుకు నీటిని నింపడం జరుగు తోందని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు నీటిని అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మా ప్రాంత రైతుల కోసం సహకరించి నీటి విడుదలకు కృషి చేసిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు ఎమ్మెల్యే మాధవి రెడ్డి తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఒకే పార్టీ రైతులను మోసం చేసిందని, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీనీవా ద్వారా పులివెందుల నియోజకవర్గానికి సైతం నీరు అందించి రైతాంగం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్, బ్లూ మూన్ శివశంకర్, మహిళా నాయకురా లు పర్వీన్ భాను, , హంద్రీనీవా అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# సీఎం సభ విజయవంతానికి సన్నాహాల్లో నేతలు బిజీబిజీ

**( మొదటి పేజీ తరువాయి )** కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి, సురేంద్రబాబు, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, గుంటూరు మేయర్, టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి కార్యక్రమం జిల్లా కేంద రాయలసీమ వాసుల కోరిక మేరకు అనంతపురం జిల్లాలో సభ నిర్వహిస్తున్నట్లు అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అన్నారు. ఇక్కడ 14 స్థానాలు టీడీపీ గెలిచిందని.. పార్టీ ఎప్పుడు ఏ కార్యక్రమం చేపట్టిన దిగ్విజయంగా పూర్తి చేస్తారన్నారు. అందుకే ఈ ప్రాంతంలో ద్వారానే సూపర్ సిక్స్ పథకాలు ఏ విధంగా సూపర్ హిట్ అయ్యాయన్నది వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులు ఫిరోజ్ అహ్మద్, మోహన్ కుమార్, సంగా తేజస్విని, వడ్డే భవాని, నెట్టెం బాలకృష్ణ, డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కొండన్న టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

04ATP04_04ATP04.qxd 04-09-2025 PM 11:44 Page 1



# అభివృద్ధికి తమ వంతు చేయూతనివ్వండి ఎమ్మెల్యే


కళ్యాణ మండపంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలవ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

డి.హిరెహాళ్ సెప్టెంబరు 4 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గంను అన్ని రంగాలందు అభివృద్ధి పరిచేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తూ చేయూతనివ్వాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పాంజ్ ఐరన్ మ్యాను ఫ్యాక్చరింగ్ అసోసియే షన్ సభ్యులకు పిలుపునిచ్చారు. గురువారం డి.హిరెహాళ్ మండల పరిధి లోని హిర్దెహాల్ గ్రామ సమీపంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద అనంతపురం జిల్లా స్పాంజ్ ఐరన్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ నిధులతో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపంను ఎమ్మెల్యే కాల వ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కాలవ మాట్లాడు తూ ప్రజలు, రైతులు, పారిశ్రామిక వేత్తల పరస్పర అవగాహన, సహకారం తోనే ఈ ప్రాంతం అభివృద్ధికి అసలైన చిరునామాగా మారుతుందని ఎమ్మెల్యే వారికి సూచించారు. వెనుకబడ్డ ప్రాంతాభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం అత్యంత వెనుకబడ్డ ప్రాంతమని ఈ ప్రాంతాభివృద్ధికి పారిశ్రామికవేత్తలు నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. నియోజకవర్గ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ఇక్కడి పరిశ్ర మల యజమానుల అవసరం ఎంతో ఉందన్నారు. మండల పరిధిలో ఉంతక ల్లు రిజర్వాయర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. అలాగే ఓ పార్కులేషన్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని ప్రయత్ని స్తున్నామన్నారు. దానివల్ల భూగర్భ జలాలు పెంపొందటంతో పాటు సాగు, తాగు, పరిశ్రమలకు అవసరమైన నీరు సంవృద్ధిగా లభించే అవకాశం ఉంటు ందని ఎమ్మెల్యే చెప్పారు. రాయదుర్గం పట్టణంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన పారిశ్రామిక వేత్తల సమీక్షలో బళ్ళారికి చెందిన పలువురు పారిశ్రామిక వేత్తలు డి హీరేహాల్ ప్రాంతం పరిశ్రమలు ఏర్పాటుకు అనువై నదిగా చెప్పారని పారిశ్రా మిక వ్యక్తులకు గుర్తు చేశారు. ఎవరై నా ముందుకు వస్తే వారికి అను వైన భూమిని కేటాయించటంతో పాటు రాయితీలు, ఇతర సౌకర్యాలు కూటమి ప్రభుత్వం ద్వారా కల్పించేందుకు తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. విరివిగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయని డి.హిరెహాళ్ మండలం మీదుగానే మంగళూరు నుండి సికింద్రాబాద్ కు ప్రత్యేక నాలుగు లైన్ల జాతీయ రహదారి ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. బళ్లారి నుండి జాజరకల్లు రైల్వే డబ్లింగ్ పనులను రూ.2300 కోట్లతో చేపట్టడానికి కేంద్రం ఆమోదముద్ర వేసిందన్నారు. దానివల్ల ఈ ప్రాంతంలో రోడ్డు, రైల్వే రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయన్నారు. పరిశ్రమల ఉత్పత్తులను ప్రధాన నగరాలు, పొరుగు రాష్ట్రాలకు చేరవేయడానికి సులభ తరం అవుతు ందని వివరించారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని దీంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం తనకుందని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు. పారిశ్రామి కవేత్తల సహకారం, అండదండలు ఉంటే రాయదుర్గాన్ని భవిష్యత్తులో ఓ అద్భు తమైన అభివృద్ధి చెందిన ప్రాంతంగా మార్చుతామన్నారు. ఈ కార్యక్రమం లో పారిశ్రామికవేత్తలు శ్రీమన్నారాయణతో పాటు మరికొందరు పారిశ్రా మికవేత్తలు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి, రాష్ట్ర ఆర్యవై శ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లీ రాజు, మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు తలారి గంగాధర్, మొండి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మారుద్దాం : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి


పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

పుట్టపర్తి మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మారుద్దామని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోస్టర్ ను ఎమ్మెల్యేగా ఆవిష్కరించారు. పుట్టపర్తి పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి ప్లాస్టిక్ రహిత పుట్టపర్తి మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పల్లె సిందూర పేర్కొన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ తో పాటు ఫ్లెక్సీలు కూడా నిషేధించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర ఆదేశించారు.

ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్లు విక్రయాలు పూర్తిగా నిషేధించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురా వాల న్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని బాగా తగ్గిస్తూ వాటిని ఈనెల 9 నుంచి మున్సిపల్ కార్యాలయం తో పాటు పట్టణంలో పూర్తిగా నిషేధించేలా మున్సిపల్ అధికా రులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకం ఎంతో ప్రమాదకరమని దీనివల్ల క్యాన్సర్ వంటి జబ్బులు ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువుగా ఉందని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి జనపనార సంచులు , బట్ట బ్యాగులు ప్రత్యేకంగా వాడితే ఎంతో ప్రయోజనం ఉంటుం దని తెలిపారు. ఇకపై పుట్టపర్తి మున్సి పాలిటీలో ప్లాస్టిక్, ఫ్లెక్సీలు వాడకం పూర్తిగా నిషేధం చేలా చర్యలు తీసుకోవా లని మున్సిపల్ అధికారులకు ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు.

# జిల్లా కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం


వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 04 ప్రభాతవార్త

ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం ఎంఐ ట్యాంకులు , గ్రౌండ్ వాటర్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, యూరియా లభ్యత ధర నిర్ణయం, పిఎం కుసుమ్, సిబిజి ప్లాంట్స్, సౌర/పవన ప్రాజెక్టులుకు సంబంధించిన భూ సమస్యలు, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. వీడియో సమావేశం అనంతరం సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు.

జిల్లాలో పీఎం కుసుమ్ కు సంబంధించి 21 సబ్ స్టేషన్ల పరిధిలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంబంధిత తహసిల్దార్లు, విఆర్వోలు, రైతులతో మాట్లాడి భూమి సమస్యలను పరిష్క రించాలన్నారు. రిలయన్స్ సిబిజి ప్లాంట్స్ ఏర్పాటుకు సంబంధించి అవ సరమైన భూమి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలోని జిజిహెచ్ డాక్టర్ల అటెం డెన్స్ రోజువారిగా అందించాల న్నారు. జిల్లాలోని పీహెచ్సీలలో మందులను అందుబాటులో ఉంచాలని, పీహెచ్సీలలో స్థానికంగా నెలకొన్న సమస్య లను పరిష్కరించాల న్నారు. సానుకూల ప్రజా అవగాహనకు సంబంధించి ఆయా శాఖల పరిధిలో మరింత పురోగతి తీసు కురావాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, జడ్పీ సీఈఓ శివశం కర్, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎంహెచ్ఈ డా.ఈబి.దేవి, డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఎపిఎంఎస్ ఐడిసి ఈఈ శ్రీనివాసులు, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూమిని సారవంతం చేస్తూ పంట మార్పిడి చేయాలి - జిల్లా కలెక్టర్


రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

సోమందేపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ప్రతి రైతు మంచి ఎరువులతో భూమిని సారవంతం చేస్తూ పంట మార్పిడి చేస్తే ఎక్కువ పంట దిగుబడి రావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు ప్రతి రైతుకు యూరియా అందిస్తామని, ఏ రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు జిల్లా కలెక్టర్ చేతన్, గురు వారం సోమందేపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయాన్ని తనిఖీ చేశారు, రైతులకు యూరియా ఏ విధంగా అందిస్తు న్నారు, స్టాక్ ఎంత వచ్చింది,

రైతులకు ఏ సమయాల్లో యూరియా అందిస్తు న్నారంటూ సింగిల్ విండో చైర్మన్ వెంకటేశులుని అడిగి తెలుసుకు న్నారు, మీడియాతో మాట్లాడుతూ ప్రతి రైతు ప్రత్యామ్నాయ పంటలు పండించాలని, కేవలం వరి మాత్రమే పండిస్తే భూమి సారవతాన్ని కోల్పోతు ంది అన్నారు, ప్రతి రైతు తమ పంటలకు సారవంతమైన స్వచ్ఛమైన ఎరువు వాడాలని, కేవలం యూరియా మాత్రమే వేయడం వల్ల అటు నేల సార వంతం కోల్పోవడంతో పాటు మనం తినే ఆహారం లో కూడా పోషకాలు బలం కోల్పో తున్నామన్నారు, పంటలకు సారవంతమైన ఎరువు వేయడం వల్ల ఎరువులో పెరిగిన పంటలు ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తాయని, అవి తినే ప్రతి మనిషి ఆరోగ్యంగా నిండు నూరేళ్ల బ్రతుకు తాడని, బలమైన ఆహారం తింటే మనుషులతో పాటు పిల్లలు కూడా బలంగా తయారు అవుతారన్నారు, రైతులు కేవలం వరి పంటకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ పంటలైన వేరుశనగ, రాగి, జొన్న, కందులు, మొక్కజొన్న తదిత ర పంటలు పెట్టాలన్నారు, సత్య సాయి జిల్లాలో ప్రతి రైతుకు యూరియా అంది స్తామని కలెక్టర్ చేతన్ తెలిపారు, ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డిఓ ఆనంద్, వ్యవసాయ శాఖ ఏడి కృష్ణ మీనన్, సోమందేపల్లి తహసిల్దార్ మారుతి, సోమందేపల్లి వ్యవసాయ అధికారులు విజయభారతి, రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగపల్లి వెంకటరాముడు, మేకలపల్లి ఆది, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు...

# సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభలో వైసిపి దుష్ప్రచారానికి చెక్ పెడుతాం

## - సభా ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యే దగ్గుపాటి, రాష్ట్ర నాయకులు



ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగ సభా వేదిక ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిడిపి శ్రేణులు

అనంతపురం సెప్టెంబర్04 ప్రభాతవార్త

సూపర్ సిక్స్ -సూపర్ హిట్ సభలో వైసిపి దుష్ప్రచారానికి చెక్ పెడతామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నాడు. ఈనెల 10న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కేంద్రంలో పర్యటనలో భాగంగా గురువారం ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా ఆయనతో పాటు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత తొలి సభను అనంతపురం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నామని, సూపర్ సిక్స్ పథకాలపై ఇప్పటివరకు వైంపి దుష్ప్రచారం చేసిందని, ఇప్పుడు హామీలు అమలు చేసిన తర్వాత తమదైన శైలిలో ప్రజల్లో విషప్రచారం సృష్టించాలని ప్రయ త్నిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ము ఖ్యమంత్రి ప్రోగ్రా మ్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, ఎమ్మెల్సీ బీదర రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్యే సురేంద్రబాబు, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, గుంటూరు మేయర్ , టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి రవీ ంద్ర, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బి.వి.వెంకటరాముడు, టిడిపి రాష్ట్ర అధికా ర ప్రతినిధి ఆలం నరసానాయుడు, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్‌మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌ దరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యుడు కోనంకి గంగారామ్, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, నాయకులు ఫిరోజ్ అహ్మద్, మోహన్‌కుమార్, సంగా తేజస్విని, వడ్డే భవా ని, నెట్టం బాలకృష్ణ, పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, కొండన్న, తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వండి

( మొదటి పేజీ తరువాయి ) భూమి సారవంతంగా మారుతుందని , పంటల నాణ్యతతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా మంచిదని కలెక్టర్ వివరించారు. వరి పంట నుండి ఇతర పంటలకు ప్రాధాన్యత ను ఇచ్చి పంటలను వేసుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన సూచనలు, సలహాలను తప్పక పాటించాలని అన్నారు. ఏ పంటకు ఎంత మోతాదు యూరియాను వాడవాల్సివుందో అంతే యూరియాను వాడాలన్నారు. ఎక్కువ యూరియా వాడకం వల్ల పంట, భూసారం తగ్గిపోతుందన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వీటిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. యూరియా పంపిణీలో రైతులకు టోకెన్ పద్ధతి ద్వారా సమయం తెలిపి పంపిణీ చేయాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల ప్రయోజనాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను ఆయన ప్రోత్సహించారు. వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచుకునే దిశగా ముందడుగు వేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీవో ఆనంద్ , డిసిఓ కృష్ణా నాయక్, వ్యవసాయ శాఖ అధికారులు నటరాజ, సతీష్ బాబు, తహసీల్దార్ నరసింహులు, సీఈవో ఆంజనేయులు, ఆయా మండలాల తాసిల్దార్లు వ్యవసాయ అధికారులు, తదితర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్‌సూపర్ హిట్ విజయోత్సవ సభకు భారీ జన సమీకరణ చేద్దాం

## కళ్యాణదుర్గం బీటీపీ కాలువలు, గ్రామీణ రహదారుల నిర్మాణాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళదాం


ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు


హాజరైన టిడిపి నాయకులు కార్యకర్తలు

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :

అనంతపురం జిల్లా కేంద్రంలో ఈనెల 10వ తేదీ నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం కళ్యాణదుర్గం నియోజకవర్గానికి ఎంతో ప్రతిష్టాత్మ కమని, నియోజవర్గంలోని కరువుకు శాశ్వత పరిష్కారంగా బీటీపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే పథకానికి, అలాగే పంచాయతీరాజ్ శాఖలోని 3 వేల కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి నిధులు సాధించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందని, అందుకే కళ్యాణదుర్గం నియోజకవర్గము నుండి పెద్ద ఎత్తున మహిళలు, ప్రజలు, రైతులు హాజరయ్యేలా నాయకులు,కార్యకర్తలు బాధ్యత వహించా లని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పిలుపు నిచ్చారు. గురువారం ప్రజా వేదికలో నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సమావేశానికి వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వైపి రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రసంగిస్తూ అనంతపురం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా తొలిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 164 మంది ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మానికి అన్ని నియోజకవర్గాల కంటే కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి అత్యధికంగా ప్రజలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో మహిళల అభ్యున్నతికే పెద్దపీట వేసినందున మహిళలు అత్యధికంగా పాల్గొనేందుకు బాధ్యత వహించాలని పేర్కొన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో అన్ని స్థానాలను తెలుగుదేశం పార్టీ గెలుపొందిన నేపథ్యంలో ఈ సభ వేదిక ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి అనంతపురం జిల్లా అభివృద్ధి కోసం వరాలు ఇస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనేందుకు వీలుగా ఆర్టీసీ ప్రైవేటు బస్సులను ఏర్పాటు చేసేందుకు చర్యలు చూసుకుంటామని ఎమ్మె ల్యే సురేంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయ కులు మోరేపల్లి మల్లికార్జున, కంబదూరు కరణం రామ్మోహన్ చౌదరి, అమిలినేని లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు గోళ్ళ వెంకటేశులు, ధనుంజయ శ్రీరాములు శివన్న టిఆర్ తిప్పేస్వామి సిం గిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముప్పూరి దేవరాజ్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేష్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ వంతుగా కృషిచేసి కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కీర్తి ప్రతిష్టలను పెంచే రీతిలో పనిచేస్తామని ప్రకటించారు.

# ప్రశాంతి నిలయంలో ఘనంగా ఓనం వేడుకలు

## ఓనం వేడుకల్లో పాల్గొన్న ఇస్రో చైర్మన్


ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్


సత్యసాయి మహా సమాధిని దర్శించుకుంటున్న దృశ్యం

పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 04 ప్రభాతవార్త :

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ఓనం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కేరళ నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ప్రశాంతి నిలయాన్ని కేరళ సాంప్రదాయం ఉట్టిపడే విధంగా రంగు రంగుల పుష్పాలతో అలంకరించారు. ఈ వేడుకలకు గురువారం సాయంత్రం ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ పాల్గొని శ్రీ సత్యసాయి మహా సమరంగ దర్శించుకున్నా. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి సన్నిధిలో జరిగే ఓనం వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సత్యసాయి శారీరకంగా మన మధ్య లేకపోయినా కోట్లాది మంది భక్తుల గుండెల్లో కొలువైయున్నడన్నారు. మిగి లిన దేశాలతో పోలిస్తే భారతదేశం చాలా గొప్పదని, అభివృద్ధి చెందుతున్న యువత ఎక్కువగా ఉన్న దేశం అని పేర్కొన్నారు. మన దేశం ప్రాచీన కాలంతో పోలిస్తే ఇప్పుడు అన్ని రంగాలలో ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచు కుందన్నారు. 100వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సమయానికి భారతదేశ అభివృద్ధి చెందిన దేశంలా మారు తున్నన్నా రు. తదుపరి ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)లో జరిగిన కొన్ని ముఖ్యమైన ఘట్టాలను వివరించారు. అనంతరం శ్రీమతి కావ్య అజిత్ వారి బృందం అద్భుతమైన సంగీత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అద్భుతమైన సంగీత ప్రకంపాలను పుట్టించింది. సంగీత కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంటే. అనంతరం గాయని గాయకులను ట్రస్ట్ సభ్యులు ప్రతిసాయి చిత్రపటంతో ఘనంగా సత్కరించారు. కేరళ భక్తులతో పాటు , విదేశీ భక్తులు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్స్ 1 ఓనం వేడుకల్లో పడుతున్న ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ . 2. సంగీత కచేరి నిర్వహిస్తున్న కావ్య అజిత్ బృందం.

# గుత్తి, తాడిపత్రి రైల్వే ప్రయాణికులకు శుభవార్త

అనంతపురం, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం పార్లమెంట్ పరిధిలో గుత్తి , తాడిపత్రి ప్రాంత ప్రజల విజ్ఞప్తుల మేరకు అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా కృషి చేయగా, రైల్వే బోర్డు స్పందించి పలు ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ కల్పిస్తూ ఆమోదం తెలిపింది.ఈ నిర్ణయం అనంతపురం పార్లమెంట్ పరిధి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. రాబోయే రోజుల్లో రైళ్ల గుత్తి , తాడిపత్రి స్టేషన్లలో ఆగనుండటం ద్వారా ప్రయాణికులకు సౌకర్యం కలగనుంది.

గుత్తి రైల్వే స్టేషన్లో నాగర్ కోయిల్ ఎక్స్ప్రెస్ (ట్రైన్ నెంబర్ 16351) ఉదయం పూట 10.54 గంటలకు, ముంబై నుంచి నాగర్ కోయిల్ వెళ్ళు ఎక్స్ప్రెస్ ( ట్రైన్ నెంబర్ 16352) తెల్లవారుజామున 2. 14 గంటలకు గుత్తి స్టేషన్ లో ఇకనుంచి నిలబడుతు ంది అని అనం తపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. అదేవిధంగా తాడిపత్రి రైల్వే స్టేషన్లో ముంబై సి ఎస్ ఎం టి నాగర్ కోయిల్ ఎక్స్ప్రెస్ (16352) హాల్ట్ కల్పించిన రైళ్లు: తెల్లవారుజామున 1.29 గంటలకు తాడపత్రి రైల్వే స్టేషన్లో ఇకనుంచి నిలబడుతుంది అని ఎంపీ తెలిపారు. ఉంటుంది. తిరుపతి నుంచి ఔరంగాబాద్ వెళ్లే వారాంతపు ఎక్స్ప్రెస్ ( ట్రైన్ నెంబర్ 17622) 2.09 గంటలకు ఇకనుంచి తాడపత్రి లో నిలబడుతుంది. ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ నుంచి ఆమదాబాద్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్) ట్రైన్ నెంబర్ (20953) ఉదయం పూట 4.39 గంటలకు తరపతి టు నిలబడు తుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.అదేవిధంగా, అనంతపురం పార్లమెంట్ పరిధిలో ఎంపీ అంబికా గారు చేసిన మరిన్ని విజ్ఞప్తులు కూడా రైల్వే బోర్డు పరిశీలనలో ఉన్నాయి. వాటికి కూడా త్వరలో అనుకూల మైన నిర్ణయాలు వస్తాయని ఆశిస్తున్నాము. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "ప్రజల అవసరాలు నెరవేర్చడం నా ధ్యేయం. రైల్వే హాల్ట్‌ల ద్వారా గుత్తి, తాడిపత్రి ప్రయాణికులకు మరింత సౌకర్యం కలగనుంది. మిగతా విజ్ఞప్తులపై కూడా త్వరలో శుభవార్త రాబోతుంది" అని పేర్కొన్నారు. అనంతపురం, రాయలచెరువు పలు రైల్వే స్టేషన్లలో రైళ్ల హాల్ట్ కి సంబంధించిన ప్రతిపాదనలు అందించగా, రైల్వే శాఖ ఆమోదానికి సిద్దంగా ఉంది ఆయన వెల్లడించారు..

# రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

## - యూరియా కొరత కేవలం ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నంలో భాగంగానే వైకాపా దుష్ప్రచారం - రైతులు కోరిన వెంటనే యూరియా ఎరువులు సరఫరా - ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

అమడగూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. ఆమడగూరు మండలం చీకిరోళ్ళపల్లిలో మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు పెద్దక బయారెడ్డి వైకుంఠ సమారాధన కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి గురువారం హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు అవసరమైనంత యూరియా ఎరువులు అందుబాటులో వున్నాయన్నారు. కూటమి ప్రభుత్వంపై బురదజల్లేందుకే వైసిపి నాయకులు యూరియా కొరత అంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రైతులు కోరిన వెంటనే వారికి అవసరం మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా ఎరువులు స్థానికంగా అందుబాటులోకి తీసుకొసా_మని తెలిపారు. వర్షాకాలంలో అక్కడక్కడ వరి సాగు విస్తీర్ణం పెరిగిందని అయినప్పటికీ ప్రభుత్వం రైతులకు కావాల్సినంత యూరియా ఎరువులను సరఫరా చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. యూరియా ఎరువులను ఎక్కడైనా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే సంబంధిత వ్యవ సాయాధికారులు, సిబ్బంది, సంబంధి,త వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. జిల్లాకు గురు వారం పది టన్నుల వరకు యూరియా ఎరువులు వచ్చా యని అదేవి ధంగా శుక్రవారం మరో 12 టన్నులు యూరి యా ఎరువు లు జిల్లాకి రాను న్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర ండ్డి వెల్లడించారు. యూరియా ఎరువులు లేవనీ రైతులెవరు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి రైతు లకు భరోసా ఇచ్చారు. ఎమ్మె ల్యే వెంట అమడగూరు మండల టిడిపి నాయకులు మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కాలే నాయక్, యువ నాయకుడు శ్యామ్‌బాబునాయుడు, పెద్దక శివారెడ్డి, టిడిపి మాజీ కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప, బోడెప్ప, నాగేంద్ర, కుమార్‌రెడ్డి, రామకృష్ణ, భాస్కర్, రామచంద్ర, వెంకటరెడ్డి, రఘువీ రారెడ్డి, వల్లీపి కిష్టప్ప, డీలర్లు ప్రసాద్, రెడ్డప్ప, బాలు, భాస్కర్‌రెడ్డి, తుమ్మెలరెడ్డి, మాజీ ఎంపిపి రామచంద్ర, మాజీ సర్పంచు కెవి రమణ, కృష్ణారెడ్డి, రాధిక, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బై బై గణేశా..


కరణం రమానందన్ ఆధ్వర్యంలో అన్నదానం


అక్షయపాత్ర చారుకీర్తి ఆధ్వర్యంలో..


ఎస్పీ పర్యటన


గుడ్డం కోనేరులో గంగమ్మ ఒడికి




కోనేరుకు తరలుతున్న గణనాథులు



( మొదటి పేజీ తరువాయి ) అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అక్షయపాత్ర చారుకీర్తి ఆధ్వర్యంలో బి.ఎస్.టి నిర్వాహకులు మొదలగువారు అన్నదానం చేశారు. కాగా అత్యంత సున్నితమైన ప్రాంతంగా పోలీస్ రికార్డుల్లో గుర్తింపు పొందిన హిందూపురంలో ఎలాంటి సమస్యల తలెత్తకుండా జిల్లా ఎస్పీ రత్న శోభాయాత్ర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం విశేషం. స్థానిక డిఎస్పి మహేష్ నిర్వహణలో ఇతర డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీసులు బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు. గుడ్డం శ్రీ రంగనాథ స్వామి ఆలయం కోనేరు లో గంగమ్మ ఒడిలోకి పార్వతీ నందనుడు చేరారు. కోనేరు వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లను మున్సిపల్ అధికారులు నిర్వహించారు.